1

నవతెలంగాణ
మనుగు తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

ఆదివారం | డిసెంబర్ 08. 2024 | www.navatelangana.com

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



నవతెలంగాణ నవాబ్ పేట..

ఇటీవల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన అవేజ్ అహ్మద్ అధ్యక్షు డుగా, సల్లావుద్దీన్ ప్రధాన కార్యదర్శిగా అత్యధిక మెజార్టీ గెలుపొ ందిన ఇద్దరికీ డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి శాలువా కప్పి పూలబొకేతో శుభాకా ంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటామని ఆయన అన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



నవతెలంగాణ- నవాబ్ పేట

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 54 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రకటించామని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని 54 గ్రామ పంచాయతీల యొక్క పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను మండల పరిషత్ కార్యాలయం నందు కూడా ప్రకటించటం జరిగిందన్నారు. ఈ విషయమై మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిసెంబర్ 12వ తేదిన మండల పరిషత్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించ నున్నట్టు ఉంటుందని అన్నారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ బద్రునాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలల్లో ఎన్నికల వల

- స్థానిక సమరానికి నాయకుల సమాయతం
- పల్లెలల్లో ఆశావాహుల పర్యటనలు
- రిజర్వేషన్ నిర్ణయం కోసం ఎదురుచూపులు
- ఎమ్మెల్యేలు ఎంపీల ఇండ్ల దగ్గర పడిగాపులు
- మారుతున్న రాజకీయ సమీకరణలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి


ఓటర్లను చేర్పించే ప్రక్రియ మొదలుకొని బ్యాలట్ బాక్సుల వరకు అధికారులు స్థానికు ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియనుకు అధికారులు సమాయతం అవుతుంటే రాజకీయ నాయకులు రాజకీయ పార్టీల మద్దతు కోసం నాయకులను కలుస్తూ... మద్దతు కోరుతున్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే తమకు అవకాశం వస్తుందని అంచనాలు వేస్తున్నారు. రిజర్వేషన్ మారకపోయినా..కొత్త నాయకులు రాజకీయ ప్రవేశం చేసేందుకు వుర్వీళ్లూరుతున్నారు.

మహబూబ్‌నగర్‌లో 468 గ్రామ పంచాయితీలు, నాగర్‌కర్నూల్‌లో 461, వనపర్తిలో 255,నారాయణపేట280,గద్వాలజిల్లాలో255 పంచాయి తీలు న్నాయి. వీటి పరిధిలో మరో 2000 వేలకు పైగానే అనుబంధ అవాసాలున్నాయి. మహబూబ్‌నగర్‌లో 169 ఎంపీటీసీలు, వనపర్తిలో 114 , గద్వాలలో141,నాగర్‌కర్నూల్‌లో147, నారాయణపేటలో 148 ఎంపీటీసీలకు ఎన్నికలకు జరుగనున్నాయి. వీటితో పాటు మరో 74 ఎంపీపీలు, 74 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల్లో గెలిచి తమ సత్తా చాటాలని పలు పార్టీలు సిద్ధమౌతున్నారు.

ఎన్నికలు ఏవైనా ఎదురుకుంటాం

స్థానిక ఎన్నికలు ఏవైనా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ముఖ్యంగా ప్రజా సమస్యలను దగ్గరుండి పరిష్కారం చేసే యువతను ప్రజలు ఆదరిస్తారు. అర్హులైనా ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు అందిస్తాం.

చంద్రశేఖర్‌రెడ్డి నడిగడ్డ, యువకుడు, తెలకపల్లి,



పట్టు కోసమే పార్టీల నాయకులు..

జనవరి చివరి వారంలో సర్పంచులకు ఆతర్వాత వెనువెంటనే జడ్పీటీసీ, ఎంపీటీలకు ఎన్నికలు జరుగుతాయనే ఆంచనాతో పార్టీలు పావులు కదుపుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కులగణన ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని చేప్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టుకోసం, ప్రతిపక్ష బీఆర్ఎస్ ఉనికి కోసం పాకులాడుతున్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమి లేదని చెబుతుంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా... ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయాలని ప్రచారం చేస్తోంది.ఇక కమ్యూనిస్టు పార్టీలు ప్రజా సమస్యలే ఎజెండగా ముందుకు కదులుతుంటే బీఎస్పీ, న్యూడెమక్రసీ, మాస్ లైన్ తదితర పార్టీలు సైతం ఎన్నికలకు సిద్ధమౌతున్నారు.

గ్రామాలల్లో ఎన్నికల వాతావరణం నెలకొన్నది. స్థానిక సమరానికి నాయకులు సమాయతం అవుతున్నారు. పల్లెల్లో ఆశావాహుల పర్యటనలతో సందడి నెలకొన్నది.రాష్ట్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్‌పై ప్రకటన కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు.ఇప్పటి నుండే ఎంపీలు,ఎమ్మెల్యేల ఇండ్ల ముందు పడిగాపులు కాస్తున్నారు. నోటిఫీకేషన్ ఎప్పుడు వచ్చినా...పోటీ చేసేందుకు గ్రామాలల్లో నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలతో పల్లెలకు పట్టణాల నుంచి ప్రయాణమౌతున్నారు.

కొత్తవారు రాజకీయ రంగ ప్రవేశం ..

ఉన్నత చదువులు చదివిన వారు, రియల్‌ఎస్టేట్ చేసేవారు, హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకునే వారు, కంపెనీలకు చెందిన వారు రాజకీయాలకు రావడానికి సిద్ధమౌతున్నారు.ఉమ్మడి జిల్లాలో ఎన్నికలు ఏవైనా రసవత్తరంగా ఉంటాయని పలువురి అంచాన.

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తాం



మేము అధికారంలోకి వచ్చిన ప్రజా పాలన కొన సాగిస్తున్నాం.ముఖ్యంగా ఇచ్చిన మాట నిల బెట్టుకున్నాం.అందుకే స్థానిక ఎన్నికల్లో ప్రజా తీర్పు మావైపే ఉంటుంది. ఈ నియోజకవర్గానికి ఇప్పటికే వెయ్యి కోట్లు ఖర్చుతో అభివృద్ధి పనులు చేశాం.

రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్

సమూహ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- జడ్చర్ల



ప్రజా సంఘాల ఐక్యవేదిక రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం లక్ష్యంగా ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్న సమూహ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య, సభ్యుల ఉదయమిత్ర (యాదగిరి), బూరుపల్లి కృష్ణ యాదవ్, భీమ్ రాజ్ జహంగీర్ పాష, పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనీ క్రౌన్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 14న నిర్వహిస్తున్న ప్రథమ మహా సభలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలోని మహాత్మ పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు ఉద్దేశించిన ప్రాథమిక హక్కులు మతతత్వశక్తుల చేతుల్లో పడి అంతరించిపోతున్నాయని, వాటిని తక్షణమే కాపాడుకోవాలని అన్నారు. సమూహ సభల్లో రెండు రాష్ట్రాల ప్రముఖ కవులు రచయితలు మేధావులు పాల్గొంటారని తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ శేఖర్, మల్లెబోయినపల్లి గోపాల్, యాదయ్య, బి వెంకటయ్య (పరిమల్)పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదలకు వరం

- మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

కల్యాణ లక్ష్మి చెక్కులు పేదలకు వరం లాంటిదని, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో తహసీల్దార్ రాజు నాయకతో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి ఉన్నారు.

ఆభరణాల కోసం మహిళపై దాడి

నవతెలంగాణ- నవాబ్ పేట



మహిళపై ఉన్న ఆభరణాలు దొంగిలించేందుకు ఓ ఆగంతకుడు ప్రణాళిక ప్రకారం అడవిలోకి తీసుకెళ్లి మహిళా గొంతుపై కత్తితో దాడి చేసాడు.వారి కదలికలను. గమనించిన స్థానికులు రోడ్డు మార్గంలో వెళ్లే వాహన దారులు గమనించి అప్రమత్తమై మహి ళను కాపాడారు. తీవ్రంగా రక్తం కావడంతో వెంటనే అంబులెన్సు ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసు పత్రి కి తరలించినట్టు స్థానికులు తెలిపారు.ఈ సంఘటన విషయం తెలుసుకున్న నవాబు పేట పోలీ సులు అక్కడికి చేరుకుని నిందుతుడిని తమ ఆదీనంలోకి తీసుకున్నారు. నిందితుడు కూచూర్ గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డిగా గుర్తించారు.ఈ విషయం పై ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ సంఘటన సంబంధించిన ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు అందిన వెంటనే సంఘటనా వివరాలను పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కరుణాకర్ రెడ్డి గతంలో కూడా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

ఘనంగా సాయిధ దళాల పథక దినోత్సవం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సాయుధ దళాల పతాక దినోత్సవం దేశ సరిహద్దు రక్షణలో నిరంతరము ఎంతో బాధ్యతతో, త్యాగ నిరతితో, అంకిత భావముతో మహత్తర భూమిక నిర్వహించుచున్న సైనికుల సహాయార్థం సైనిక పతాక దినోత్సవ నిధి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో సైనికులు,వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి కలెక్టర్ విరాళం అంద చేసి సాయుధ పతాక నిధి విరాళాల సేకరణ ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ అధిక మొత్తంలో పతాక నిదికి విరాళం ను సేకరించిన జిల్లాను రాష్ట్ర హెూం శాఖ మంత్రి వర్యులు ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవం సత్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పతాక దినోత్సవ సందర్భంగా సాయుధ దళాల పతాక నిదికి ఉదారంగా తోచిన సహాయం అందించి.దేశ రక్షణలో జీవితమును అంకితము చేసిన సైనికులు వారి కుటుంబాలకు సహాయం చేయుటకు సహకరించగలరని కోరారు.వివిధ కళాశాలల నుండి ఎన్‌సిసి.క్యాడేట్‌లు డిసెంబర్ 7న హుండీ డబ్బాలతో మీ ముందు పతాకములు అమ్ము కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో "మాజీ సైనికులు వేణుగోపాల్ రెడ్డి,ఎస్.కె.వి.ప్రసాద్, రాములు, టి.రాజ వర్ధన్ రెడ్డి,వెంకట్ గౌడ్,ఎం.డి.సామ్యూల్ ,రహమత్ బేగ్, అధికారులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి అస్వస్థత ..?

నవతెలంగాణ - జడ్చర్ల



జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వెంటనే జడ్చర్ల ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యేని పరీక్షలించిన వైద్యులు పెద్ద ప్రమాదం ఏమీ లేదని విశ్రాంతి తీసు కోవాలని సూచించినట్లు సమాచారం. శనివారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శనివారం జడ్చర్ల మండలం గంగాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా చెన్నకేశవ స్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం, అనంతరం వాళ్ళ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న సమయంలో ఎమ్మెల్యేకు ఎడమచేతు గుంజడం తో పాటు ఛాతీలో అసౌకర్యంగా ఉందన్నారు. పెదనాన్న తరం మరో అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించడానికి ముందుకు వెళ్తుండగా మరింత నిరసనగా అస్వస్థత ఉండడంతో హుటాహుటిన పక్కనే ఉన్న మరో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారులో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎమ్మెల్యేకు ఈసీజీ తీసిన వైద్యులు ఎమ్మెల్యేకు బీపీ పెరిగిందని గ్యాస్ ట్రబుల్ ప్రాబ్లం మూలంగా చేతులు గుంజడం ఛాతీలో అసౌకర్యంగా ఉందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేకి పెద్ద ప్రమాదం ఏమీ లేదని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దీంతో అక్కడి నుంచి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన స్వగ్రామమైన రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ తన ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం బయటకు పొక్కడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక్కింత ఆందోళనకు గురయ్యారు. ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారనే అంశం జడ్చర్ల నియోజకవర్గంలో చర్చగా మారింది.

ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు.శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని కోడూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం జూనియర్ కళాశాల కోసం భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువును మించింది ఏది విలువైనది కాదన్నారు. అందుకే చదువు పైన శ్రద్ధ వహించి మంచిగా చదువు లో రాణించాలని ఆయన చెప్పారు. మంచి లక్ష్యం నిర్ణయించుకొని చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన చెప్పారు. మీరు సాధించే విజయాలు ఇంకొందరికి ఆదర్శం కావాలన్నారు.మీ సమస్యలను మాకు అప్పచెప్పి, మీరు చదువులపైన దృష్టి సారించాలని ఆయన చెప్పారు. మీ సమస్యలను అన్ని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మనకు వచ్చే సంవత్సరం మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో అందుబాటులో వేస్తుందని ఆయన తెలిపారు .



ఈ కార్యక్రమంలో గ్రంధాల చైర్మన్ రెడ్డి, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత,డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు, రవి,అంజి, కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల అభివృద్ధి కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మిడ్జిల్



జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని వివిధ గ్రామాలల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించారు. కొత్తపల్లిలో 13.35 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్లు భైరంపల్లి 8.90 లక్షలతో సీసీ పనులు రోడ్డు దోనూరు 17.8 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డ చిల్వేర్ 12 లక్షలతో నిర్మిస్తున్న అంగ న్వాడీ భవన నిర్మాణం, వాడియాలలో 17.8లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు మిడ్జిల్‌లోనీ కస్తూర్బా పాఠశాలలో 13.35 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు మిడ్జిల్ నుంచి కొత్తపల్లి వరకు 25 కోట్ల తో సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ వరకు విస్తరిస్తున్న రోడ్డు బోయిన్ పల్లిలో గ్రామంలో 3 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న 33/11 కె.వి సబ్ స్టేషన మసిగుండ్లపల్లిలో 17.8లక్షలతో వేస్తున్న సీసీ పనులను ఆయా గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, తహసీల్దార్‌రాజు,ఎంపీడీవో, గీతాంజలి, పంచాయతీ రాజ్ ఏఈఈ , కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు, మహమ్మద్ గౌస్, మల్లికార్జున రెడ్డి, విజయ్ కుమార్ సాయిలు, బాలయ్య, ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు సత్యం గౌడ్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక బంగారు, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ కంచనపల్లి నరసింహులు, జంగయ్య పాండు, రవి కుమార్,జంగయ్య, వేముల జంగయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



భవిష్యత్తు బాగుకోసం కష్టపడే తత్వం అలవర్చుకోవాలి అని విద్యార్థులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెండు సంవత్సరాలు కష్టపడితే జీవితం అంతా కూడా సంతోషంగా ఉంటుందని అందుకు తల్లిదండ్రులు పిల్లల భవి ష్యత్తు కు తోడ్పాటు అందించడం, పిల్లల చదువు పట్ల శ్రద్ధ వహించడం బాధ్యత గా భావించాలని ఆయన చెప్పారు. పిల్లలు మంచిగా చదువుకొని సమాజంలో పేరు ప్రతిష్టలు పొందితే అది తల్లిదండ్రులకు లభించే గౌరవమే కదా అని ఆయన అన్నారు.పాలమూరు యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ తరగతులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే అల్ మదినా కళాశాలలో సైతం ఒక మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల తెచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నామని ఆయన చెప్పారు. మహ బూబ్ నగర్ అంటేనే చదువుల నిలయంగా పేరు తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యం :ఎమ్మెల్యే యెన్నం

నాణ్యమైన వైద్యం ప్రతి ఒక్కరికి అందించటమే ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ మండలంలోని జమిస్తాపూర్ గ్రామంలో 20 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ప్రైమరీ హెల్త్ సెంటర్ కోసం ఆయన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం నిజంగా శుభ దిన మన్నారు.సంవత్సర కాలం ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకుని, ఈరోజు హెల్త్ సెంటర్ కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని , మూడు నాలుగు నెలల సమయంలో హెల్త్ సెంటర్ అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్ర లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ సేవలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నీటూరి బాలయ్య,నాగరాజు,సత్యనారాయణ, రాంచంద్రయ్య , వెంకట్ రాములు, సావిత్రి, రఘు, మాధవులు, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ అజ్జర్ అలి, ఎజెటి రాములు, వి.శంకర్‌నాయక్, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాల ద్వారానే మాలల హక్కులు సాధ్యం

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ మంత్రి నర్సింహ్మయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



ఐక్య పోరాటాల ద్వారానే మాలల హక్కులు సాధ్యమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ మంత్రి నర్సింహ్మయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యం లో ఈనెల 1న హైదరాబాద్‌లో మాలల సింహ గర్జన బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి నర్సింహ్మయ్య, రాష్ట్ర కో చైర్మన్ ఎత్తపు కేశవులు, ఉమ్మడి జిల్లా కన్వీనర్ కంచిమి గోపాల్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కానుగడ్డ యాదయ్య, ఉమ్మడి జిల్లా కో కన్వీనర్లు ఎద్ల కృష్ణయ్య, మంత్రి చెన్నకేశవులు,కాడంరాఘవేందర్,గోకమల చెన్నయ్య, ఎన్.వెంకట్ రాములు, జిల్లా కోఆర్డినేటర్ కాటం వెంకటేష్,తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కోఆరినేటర్ ఏనుపోతుల కర్ణ, ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముంగి చలపతి, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పిబి.శ్రీనివాస్ తదితరులను అంబేద్కర్ కళాభవన్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు కాడం బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి మిట్టమీది బాలరాజ్ , బైండ్ల శ్యాం సుందర్, సాతర్ల శివకుమార్, శ్రీనివాసులు, దేవం కద్ర కన్వీనర్ బి కృష్ణయ్య కో కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత,జౌళిశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా చేనేత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కలిగించారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగం లో జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు.వస్త్రాల తయారీలొ వస్తున్న ఆధునాతన సాంకేతిక మార్పుల కారణంగా చేనేత రంగం లో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి,నూతన డిజైన్ లు, వైవిధ్యత తో వస్త్రాల తయారీ తో ముందుకు పోవాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న కు చేయూత ద్వారా చేనేత కార్మికుడు పొదుపు చేసుకున్న డబ్బుకు రెండింతలు ప్రభుత్వం వాటాగా వారి అకౌంట్లలో జమ చేస్తుందని అన్నారు.నేతన్న బీమా ద్వారా చనిపోయిన కార్మికుని కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేతన్నకు చేయూత ద్వారా 2 కోట్ల 15 లక్షల 59 వేల రూ. లు చెక్కును అంద చేశారు.తొలుత సమావేశం కు హాజరైన చేనేత కార్మికులు ప్రభుత్వ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి జరిగింది వివరించారు. సమావేశం లో చేనేత కార్మికుల ను అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశం లో చేనేత,జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగ లత,సహాయ సంచాలకులు బాబు,బిక్షప్ప, అభివృద్ధి అధికారి రాజేష్ బాబు,సహాయ అభివృద్ధి అధికారులు లావణ్య,విజయ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి

- హౌసింగ్ పీడీ ఉద్యమ్ భాస్కర్

నవతెలంగాణ నవాబ్ పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తిం చాలని జిల్లా హౌసింగ్ పీడీ ఉద్యమ్‌భాస్కర్ ,ఎంపీడీవో జయరాం నాయక్ తో కలిసి సిద్దోటం గ్రామంలో లబ్దిదారుల స్థలాలు పరిశీలించారు.అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ బద్రు నాయక్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా భారత సాయుధ దళాల జెండా దినోత్సవం

- మౌంట్ బాసిల్ స్కూల్లో సైనికులకు సన్మానం

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భారత సాయుధ దళాల జెండా దినోత్సవం ఇండియన్ ఆర్మీ ఫోర్స్ డే సందర్భంగా మౌంట్ బాసిల్ ఉన్నత పాఠశాలలో భారత సాయుధ దళం జమ్ము కాశ్మీర్లో విధులు నిర్వహిస్తున్న జి హరీష్ మహారాష్ట్రలో విధులు నిర్వహిస్తున్న కే రమేష్ లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. భారత ఆర్మీ గొప్పదనాన్ని తెలియజేసి విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వచ్చిన అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ఆర్మీ ఆవశ్యకత అమరవీరుల త్యాగాలను ప్రస్తుత ఆర్మీ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించి ఎంతో స్ఫూర్తి నింపారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శిరీష ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మౌంట్ బాసిల్ ఉన్నత పాఠశాల ఎల్లప్పుడు ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులను ఉత్తేజపరుస్తూ సమాజం పట్ల బాధ్యతలను పెంచుతారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చంద్రకళ,వెంకటయ్య, డైరెక్టర్లు పూజిత మోహన్ రెడ్డి, శిరీష, ప్రవీణ్ ,సుశాంత్, కృష్ణ ,ప్రిన్సిపాల్ సోమశేఖర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | డిసెంబర్ 8, 2024 | www.navatelangana.com

గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం కావాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం రాజపేట గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో యాప్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సొంతంగా యాప్ ద్వారా ఒక ఇంటిని సర్వే చేసి పరిశీలించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూర్చడమే దీని ముఖ్య ఉద్దేశమని జాగ్రత్తగా వివరాల నమోదు చేయాలని ఆయన అన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే వెంటనే ప్రారంభం కావాలని సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని, సర్వేయర్లు ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇళ్ల వద్దకు వెళ్ళినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి స్థల పత్రాలను సరిగ్గా పరిశీలించాలని రాబోయే 15 రోజుల్లో సర్వే పూర్తి కావాలని ఆయన సూచించా రు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, తాసిల్దార్ రమేష్ రెడ్డి , ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలాభిషేకం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వం గౌరవ వేతనం పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో హోంగార్డులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినసరిభత్యం రూ.921 నుండి 1వేయి, వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు 100 నుండి 200లకు పెంచడంతో పాటు విధి నిర్వహణలో సహజ మరణం పొందిన లేదా ప్రమాదవ శాత్తు మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిం చడంతో పాటు, ఆరోగ్యశ్రీ, హెల్త్ స్కీం వర్తింప చేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. అందకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

వనపర్తిని క్షయ రహిత జిల్లాగా మార్చాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి
• ఎమెల్యే మెఘారెడ్డితో కలిసి వంద రోజుల కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు నిచ్చారు. 2025 మార్చి 24వ తేది నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలేందుకు భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమాన్ని కలెక్టర్ శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబులెన్స్, మొబైల్ ఎక్స్‌రే మిషన్ ను వారు ప్రారంభించి మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఈ కార్యక్రమం శనివారం నుండి ప్రారంభమైనట్లు తెలిపారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మనసు పెట్టి పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవ చ్చన్నా రు. ఈరోజు నుండి జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వైద్యం అందించాలన్నారు. ఆశలు, ఏ ఎన్ఎంలు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు, జ్వరం, నీర సం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ తాగే వారిని, తర చూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్ష లు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొర కు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు. క్షయ పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే వైద్యం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది మనుసు పెట్టి కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్ఫూర్తి తో మనుసు పెట్టి జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని ఆయన సూచించారు. వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు చేసే బాధ్యత తాను తీసుకుంటానని జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచే బాధ్యత మీరు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాకు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏ.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పి.మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ ఎక్సరే మిషన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని టీయూసీఐ నాయకులు డిమాండ్ చేశారు. టీయూసీఐ ఆధ్వర్యంలో మరచింత మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు నెల నెల బిల్లులు చెల్లించాలని, డ్రెస్ కోడ్ ఉండాలని, నెలకు రూ.18 వేల జీతం ఇవ్వాలని, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలి లేకుంటే మార్కెట్ ధర చెల్లించా లని, నాణ్యమైన బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యం , మెనూ ప్రకారం బిల్లులు నెల నెలా ఇవ్వక పోవడంతో మధ్యాహ్న భోజనం పథకం నత్తనడకన నడుస్తుందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలంటే సకాలంలో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, టీయూసీఐ జిల్లా కోశాధికారి రాజు , తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్షురాలు గోవిందమ్మ అధ్యక్షులు రంగన్న, ఉపాధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సంధ్య కార్మికులు గోవిందమ్మ నాగమణి, రాణమ్మ లక్ష్మమ్మ, ఆశమ్మ, సుజాత, నిర్మల, రాజమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ హమాలీ కూలి రేట్లు పెంచాలి



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీలు కూలీ రేట్లు పెంచాలంటూ శనివారం మార్కెట్ యార్డు జూనియర్ అసిస్టెంట్ తిరుమలేష్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అగ్రికల్చర్ మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ (టీయూసీ ఐ) నాయకులు మాట్లాడుతూ మార్కెట్ యార్డు హమాలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జిల్లా కోశాధికారి సి.రాజు, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.భగవంతు, సి.మోహన్, బి.కిరణ్, మనోజ్, కె.వెంకటన్న, కురుమూర్తి, అమీర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని 364 అంగన్వాడి కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు టేబుల్స్ విద్యార్థులకు దుస్తులను శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిణీ చేశారు. వనపర్తి మండలం కందిరీగ తండాలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి అంగన్వాడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దుస్తులను పాఠ్యపుస్తకాలను కేంద్రాలకు టేబుల్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలను బలపేతం చేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ స్థాయిలోనే జాతీయ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని, ఈ కార్యచరణ ఫలితమే ప్రతి మండలంలో ఏర్పాటు చేసె ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులని ఆయన అన్నారు. ఆయన వెంట ఇన్చార్జి సిడిపిఓ హజీరా, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య మాజీ ఎంపిటిసి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

నేడు చెరుకు రైతుల చలో కలెక్టరేట్

నవతెలంగాణ- ఆత్మకూరు

చెరుకు రైతుల సమస్యలపై సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నట్లు చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు కే.రాజన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చెరుకు మద్దతు ధరకై రికవరీతో సం బంధం లేకుండా, టన్ను చెరుకుకు రూ.4,250 ఇచ్చి జహీరాబాద్ నుండి కొనుగోలు చేస్తున్న కృష్ణవేణి పరిశ్రమ రైతులకు ఇప్పించాలని, తెలంగాణలో వరి రైతుల మాదిరిగా ప్రభుత్వం టన్ను చేరుకుకు రూ.1వేయి బోనస్ ఇప్పించి రైతుల్ని ఆదుకోవాలన్నారు. పరిశ్రమకు చెరుకు పంపిన 14 రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బు లు జమ చేయాలని లేకుంటే 16శాతం వడ్డీతో కలిపి ఇప్పించాలన్నారు. కృష్ణవేణి పరిశ్రమ పరిధిలో స్థాని కేతరులకు ఉద్యోగాలు కల్పిస్తుండడంతో స్థానికులకు అన్యాయం జరుగుతోందిని, స్థానికులకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలన్నారు. చెరుకు రైతులకు అవసరమైనన్ని డ్రిప్పు పరికరాలు ప్రభుత్వము నుండి ఇప్పించాలని, చెరుకు రవాణా చేసే సమయంలో ఆర్టీఓ, పోలీసుల నుంచి ఎదురౌతున్న ఇబ్బందులను నివారించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 8 గంటలకు కొత్తకోట ఎమ్మార్వో కార్యాలయం నుంచి వనపర్తి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపడ్తున్నామని స్థానిక చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనిపేర్కొన్నారు.

దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు బంగారు బాటలు వేసే విద్యాశాఖలో పనిచేస్తున్న ఈ ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత లేకుండా జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు దాదాపు 19,600 మంది ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వారికి ఆరోగ్య బీమా 10 లక్షలు ఇవ్వాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవి విరమణ సందర్భంగా బెనిఫిట్స్ కింద 20 లక్షలు ఇవ్వాలని పిటిఐలకు 12 నెల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ రంగం నిర్వీర్యానికి కుట్ర

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ

నవతెలంగాణ-వీపనగండ్ల

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చాక బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు రవిప్రసాద్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాన్‌వెస్లీ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయరంగానికి రాయితీలు తగ్గిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఇస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. రైతంగానికి రుణ విమోచన కల్పించకుండా కార్పొరేట్ సంస్థలు తీసుకున్న రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని మండిపడ్డారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టం పార్లమెంట్లో చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం అనేక రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో నెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఢిల్లీలో చేపట్టిన రైతు ఉద్యమానికి మోదీ ప్రభుత్వం దిగొచ్చి రైతు నల్ల చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివే యాలన్నారు. పోరాటంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నా రు. రైతు మృతికి కారకుడైన కేంద్ర మంత్రి కుమా రుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ అరకొరగా చేసి, 200 యూనిట్ల ఉచిత కరెంటు కొద్దిమందికి చేసి చేతులు దులుపుకుందన్నారు. రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు అమలు చేయాలని రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు పెంచిన పెన్షన్ డబ్బులు అమలు చేయాలని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి, సింగోటం, గోపల్ దిన్నే రిజర్వాయర్ లింక్ కెనాల్ లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరాకు 35 లక్షల నష్టపరిహారం చెల్లించి, పనులు పూర్తి చేసి ఉమ్మడి మండలం చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని, చిన్నంబావి మండలంలో పెండింగ్‌లో ఉన్న మినీ ఎత్తిపోతల పథకాలను పునరుద్ధించాలన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ప్రజలను భాగస్వామ్యం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య, ఎండి మహబూబ్ పాషా, మురళి, రవిప్రసాద్, మండల కమిటీ సభ్యులు సీహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, ఖాజా హుస్సేన్, బాలగౌడ్, వి.కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

కార్యకర్త కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ కర్ణాకర్ నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కర్ణాకర్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడ వనం రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, రఘుపతిరెడ్డి, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, సాయినాథ్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, మధు, మొగులయ్య బీచుపల్లి, మద్దిలేటి, అంజి, రవి, గుణసాగర్, భాస్కర్, అంజి, శ్రీనివాసులు, మన్యం, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-పాన్‌గల్

పాన్‌గల్ మండలం వెంగళయపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి భవనం నిర్మాణానికి శనివారం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఆరోగ్య ఉప కేంద్రానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆరోగ్య ఉపకేంద్రం అవసరమని గుర్తించి మంత్రి మంజూరు చేశారని అందుకు కృతజ్ఞలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్య పుల్లారావు, కరాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనానికి నిధులు మంజూరు

పాన్‌గల్ మండలం మహమ్మదాపూర్, చిన్నంబావి మండల కేంద్రంలో గ్రంథాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.గోవర్ధన్ సాగర్ తెలిపారు. శనివారం పానగల్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఒక్కో భవనానికి రూ.10లక్షల చొప్పున నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంజూరు చేశారని తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థుల సౌకర్యార్థం మంత్రి ఈ రెండు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా పాలనాధికారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు వెంకటేష్, రవి, పుల్లారావు, రాము, బ్రహ్మయ్య, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని పోలింగ్ బూతుల జాబితాలు కార్యాలయ సిబ్బంది ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లాలోని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వస్త్ర ప్రదర్శన, చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురబి, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెల్టూరు, అమరచింతలో చేనేత కార్మికులు పనిచేస్తున్నా రని. వారి నేసిన దుప్పట్లు ఇతర రాష్ట్రాలకు సైతం రవాణా అవుతున్నాయని ఆయన అన్నారు. వెల్టూరు చేనేత సంఘానికి రూ.240 లక్షల వర్కింగ్ క్యాపిటల్‌గా ప్రతిపాదనలు పంపించామన్నారు. చేనేత కార్మికులకు ఎప్పటినుంచో బకాయిలు ఉన్న త్రిఫ్ట్ ఫండ్‌ను సైతం విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రస్తుతం సమాజంలో ఉన్న వ్యాపార పోటీని తట్టుకొని, నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని, వారికి అవసరమైన సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులను ప్రశంస పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. చేనేత రంగంపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసారచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, కౌన్సిలర్ నక్క రాములు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళా సంఘాల సభ్యులు సమిష్టిగా ప్రభుత్వం మహిళా సాధికారతకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ప్రజాపాలన విజయోత్స వాల్లో భాగంగా నాచహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఆధునీకరించిన మహిళా సమాఖ్య భవన్నాని ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘ భవనాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అందరూ చర్చించుకొని వ్యాపారం చేసే విధంగా ముందుకు వస్తే ప్రభుత్వం తరపున సహకారం అంద జేస్తామని తెలిపారు. క్లస్టర్ కోఆర్డినేటర్లు ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించి మహి ళల ఆర్థిక సాధికారతకు దోహదపడాలని సూచిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కి గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు 2500, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటివి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాక ఇంజనీర్ మల్లయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి ,మాజీ జెడ్పిటిసి వెంకటయ్య ,మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశంస పత్రాలు అందుకున్న విద్యార్థులు



ప్రశంస పత్రం అందుకుంటున్న వీపనగండ్ల విద్యార్థి జయవర్ధన్

నవతెలంగాణ- వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జయవర్ధన్ శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నాడు. విద్యార్థి జయవర్ధన్‌ను పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

పాన్‌గల్ విద్యార్థి..

పాన్‌గల్: మండల్ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి రాకేష్ కలెక్టర్ చేతుల మీదిగా ప్రశంస పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వారోత్సవాలు సందర్భంగా మండల్ స్థాయి వ్యాసరచన పోటీల్లో పానగల్ మండల కేంద్రం ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం విద్యార్థి రాకేష్ ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి రాకేష్‌ను మండల విద్యాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రశంస పత్రం అందుకుంటున్న పాన్‌గల్ విద్యార్థి రాకేశ్

పశుసంపద అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు

- కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

జిల్లాలో పశు సంపద పెంచడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని భ్రమరాంభిక మల్లికార్జున బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన పీవీ.నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆఖరి సంవత్సరం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీవీ ఎస్సీ, ఏహెచ్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇప్పుడు క్షేత్ర స్థాయిలో ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొనుట ద్వారా ఎంతో అనుభవాన్ని పొందారని, పశు సంపదకు పుట్టిన ఇల్లు అయినటువంటి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమన్నారు. జిల్లాలో మొత్తం 28 గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి మొత్తం 8వేల పశువులకు చికిత్సలు అందించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పశు వైద్య కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఉదయ్‌కుమార్, వెటర్నరీ యూనివర్సిటీ డీఎస్ఏ డాక్టర్ సతీష్, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జీవీ.రమేష్, విజయ డైరీ డీడీ ధనరాజ్, ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కేసీఎస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ విజయ్, డాక్టర్ గోపాల్, పశు సంవర్ధకశాఖ డాక్టర్లు, పీబీఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ -కల్వకుర్తి

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన సోదరుడు వెంకట రెడ్డి, వెంకటేశ్వర్ రావు, డాక్టర్ హరికాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలం నుంచి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాళ్ల వరుణ్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచికుల్ల రాజేష్ రెడ్డి పూలమాల వేసి శాలువాళ్ళతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కాళ్ల వరుణ్ మాట్లాడుతూ అధ్యక్ష పదవి రావడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం బిజినపల్లి తండాలో మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ వారి ఆహ్వానం మేరకు 20కేఎల్ జీఎల్ఎస్ఆర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారం భోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని అదేవిధంగా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సిలిండర్ రూ.500కి ఇస్తు న్నట్లు అదేవిధంగా ఉచిత కరెంటు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనంతరం తండాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రె స్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, మాజీ సర్పంచ్ అమృత రెడ్డి, గంగన మోని తిరుపతయ్య మైనార్టీ నాయకులు ఎండి.నజీర్,13వ వార్డ్ మెంబర్ పండ్లపాష, సింగిల్ విండో మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, ఆదివాసి, గిరిజన రాష్ట్ర నాయకులు వాల్యే నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు మాన్య నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఊరుకొండకు ఎమ్మెల్యే రాక..



నవతెలంగాణ - ఊరుకొండ

జడ్చర్ల నియోజకవర్గంలోని ఊరుకొండ మండలానికి ఆదివారం జనహృదయ నేత, స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో రూ.53.4లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారని, రాచాలపల్లిలో 11:30 గంటలకు రూ.2కోట్ల నిధులతో వేస్తున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా జకినాలపల్లి గ్రామంలో 12గంటలకు రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న కొత్త ట్యాంక్ (తుర్క చెరువు) పనులకు శంకుస్థాపన చేయనున్నారని, రూ.17.8 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. గుండ్లగుంటపల్లిలో మధ్యాహ్నం 2గంటలకు రూ.12లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఇప్పపహాడ్‌లో 2:30గంటలకు రూ.17.8 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు, శంకుస్థాపన కార్యక్రమాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు , బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనారిటీ సెల్, యూత్ కాంగ్రెస్, మహిళా విభాగం, ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్స్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

108 సేవలు సద్వినియోగం చేసుకోండి

- ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఊరుకొండ మండలానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ సేవలను మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి, నాగర్‌కర్నూల్ జిల్లా ఈఎంఈ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలో నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది వరప్రసాద్, అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఎదుట క్షుద్ర పూజలు..

- భయాందోళనతో పాఠశాలకు వెళ్ళని ఉపాధ్యాయులు , విద్యార్థులు
- మందుబాబుల పని అంటున్న పోలీసులు



నవతెలంగాణ- వెల్దండ

ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామంలోనీ చోటుచేసుకున్నది. ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠశాల ఎదుట బూడిదతో ముగ్గు వేసి అందులో జిల్లేడు ఆకులో కుంకుమ, మిరపకాయలు, టమాటలు ఉండడంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తీవ్ర భయాందోళన గురై పాఠశాలను తెరవ లేదు. సమాచారం తెలుసుకున్న వెల్దండ ఎంఈఓ చంద్రుడు పోలీసులకు సమాచారం అందజేసి పోలీసుల సహాయంతో పాఠ శాలకు వెళ్లి పాఠశాలను ప్రారంభించారు. పాఠశాల ఎదుట క్షుద్ర పూజల నెపంతో మందుబాబులు చేసిన పనేనని పోలీసులు పేర్కొన్నారు. పాఠశాలలలో ఇలాంటి పనులు చేయడం వల్ల విద్యాలయాలకు చెడ్డ పేరు వస్తుందని, పాఠశాలలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు గ్రామస్తులు ఏం తెలియజేస్తున్నారని పోలీసులు గ్రామస్తులను ప్రశ్నించారు. పాఠశాలలో మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే నిఘా ఏర్పాటు చేసి బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని భారత జాగృతి వ్యవస్థాక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన పలువురు భారత జాగృతి నాయకులు శనివారం ఆమెను కలిశారు.జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన జాగృతి నాయకులు హైదరాబాదులోని ఆమె స్వగృహంతలో శనివారం కవితను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగర్‌కర్నూలు జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి ఆమె వారిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు గట్టిగా ప్రయత్నించాలని ఆమె సూచించారు. కవితను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు దారమేని గణేష్, చిలుక మంజుల, సుశీల, అల్లుడు కృష్ణ, ప్రియాంక, చెక్కరి పర్వతాలు గౌడ్, కృష్ణ, రవి, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా మహాభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అచ్చంపేట పట్టణంలో ఈనెల 14, 15 తేదీలలో జరుగుచున్న నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభల గోడపత్రికను నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గత మూడేళ్ల చేసిన ఉద్యమాలు, భవిష్యత్తు, కర్తవ్యాలు సమీక్ష చేసుకొని రాబోయే కాలంలో రైతాంగం కూలీలు కార్మికులు పక్షాన బలమైన ఉద్యమాలు పోరాటాలు నిర్వహణకు కార్యాచరణ రూపొందించబోతున్నామని వారు అన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మొట్టమొదటిసారిగా అచ్చంపేట ప్రాంతంలో ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. వెనుకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో నల్లమల అటవీ ప్రాంతం విస్తారంగా ఉన్న పరిశ్రమలకు నోచుకోకపోవడం వల్ల యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగ మారుతున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి చెందాలంటే మాచర్ల గద్వాల రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని దీనివల్ల అనేక ఉద్యోగాలు యువతకు ఉపాధి దొరుకుతుందని ఆయన అన్నారు.ఇప్పటికైనా ఈ జిల్లా పార్లమెంటు సభ్యులు ఉమ్మడి పాలమూరు జిల్లా సమస్యలు తీసుకొని పార్లమెంటులో చర్చించే విధంగా ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ ఏ.యాదయ్య, సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పొదిల రామయ్య, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్, సురేష్, డీవైఎఫ్ఐ నాయకులు మధు, సీపీఐ(ఎం) నాయకులు వెంకటేష్, సత్యనారాయణ, నరసింహ, శివ చారి తదితరులు పాల్గొన్నారు.





తెలకపల్లి : ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు ఎం.విజయ గౌడ్, జగదీష్, కొంగరి కాశన్న, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహించే సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మూడవ మహాసభల వాల్ పోస్టర్లు శనివారం మండలం కేంద్రంలో మండల కార్యదర్శి అంతటి కాశన్న విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చేన్న శ్యాం సుందర్, ఎన్ని పోతుల వెంకటస్వామి, అంతటి మహేష్, అంతటి శివకృష్ణ, బాలరాజ్, తిరుపతయ్య పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : అచ్చంపేట పట్టణంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభల జయప్రదం కై శనివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని ఇంటింటికి సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు వెళ్లి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్, మండల నాయకులు ఎస్.హనుమంతు, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు డి.ఆదిలక్ష్మి, నాయకులు లక్ష్మయ్య, గోవిందమ్మ, సీఐటీయూ జిల్లా నాయకురాలు చిట్టెమ్మ, చిన్నమ్మ చందు, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మెనూ ప్రకారం భోజనాలు పెట్టకపోతే చర్యలు తప్పవు

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

సంక్షేమ వసతి గృహాలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాలలో నివసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం ఆయన స్థానిక తహసిల్దార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంటగదిని పరిశీలించి అక్కడ ఉన్న వసతులు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు భోజనాలు అందించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సహించలేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం మేర మెస్ ఛార్జీలు పెంచినందున విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలని కోరారు. భోజనాల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే విద్యార్థులు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలతో పాటు స్నాక్స్, పండ్లు ఇస్తున్నారా అంటూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలని, విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రతినిత్యం రెసిడెన్షియ ల్ పాఠశాలలను తనిఖీ చేయాలని స్థానిక అధికా రులకు సూచించారు.



పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకుందాం

- కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తెలకపల్లి

పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుందామని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్, పంచాయతి కార్యదర్శి రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో "పిల్లల అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నిర్మూలన"అనే అంశంపై కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో, కోనేరు సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ 18ఏళ్ల లోపు అమ్మాయిలకు, 21ఏళ్ల లోపు అబ్బాయి లకు వివాహాలు, నిశ్చితార్థం చేస్తున్నట్లు తెలిస్తే ముందుగానే వారికి వారి కుటుంబానికి అవగాహన కల్పించి నివారించేందుకు చర్యలు తీసుకుందామని తెలిపారు. ఒకవేళ అధికారులు చెప్పిన వినకుండా దొంగ చాటుగా బాల్య వివాహం జరుపుతే వారిపై బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా గ్రామం లో 18ఏళ్ల లోపు పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా బడి మనివేసి వివిధ రకాల పనులకు వెళ్లితే. ఎక్కడైనా పిల్లలను పనిలో యజమానులు పెట్టుకుంటే చట్ట ప్రకారం వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఏఎన్ఎం రాధిక, అంగన్వాడీ టీచర్ పద్మా, ఆశ కార్యకర్త అలివేల, కోనేరు సంస్థ మొబైలజర్ రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలం కేంద్రంలో ఉన్న రైతు వేదికలో ప్రీ యూనియన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజాపాలన విజయోత్సవల్లో భాగంగా 44 మంది రైతులకి స్ప్రింక్లర్ యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే విడుతలో మిగిలిన రైతులకి స్ప్రింక్లర్ అందచేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరులో జరిగిన సభలో రైతులు బాగుపడేందుకు ఎన్ని కోట్లు అయిన మంజూరు చేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హార్టికల్చర్ శాఖలో రైతులు ఆయిల్‌ఫామ్ సాగు, మైక్రో-ఇరిగేషన్‌పై సబ్సిడీనీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పొతిరెడ్డిపల్లిలో నూతనంగా మంజూరైన ప్రైమ రీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి, నాయకులు వివేక్ రెడ్డి, హర్షార్ధన్ రెడ్డి, దేవస్వామి, దానం బాలరాజ్, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ముబారక్ అశోక్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నాగసాలు, గిరిజశంకర్, మల్లయ్య వున్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: KALWAKURTHY.

O.S.No. 189 OF 2024

1.Aerrapogu David Kanthamma w/o Late Aerrapogu Kistaiah David aged about 77 years occ:House wife R/o H.No:1-61,Subash Nagar ,Kalwakurthy town and Mandal of Ngarkurnool District.

2.Aerrapogu David Naveen Kumar s/o Late David Aerrapogu Kistaiah aged about 57 years occ:Pvt Employee R/o FT No:301,Park View Classic,Mahalaxmipuri Colony, Yapral,Jawaharnagar,Medchal,Malkajgiri,Telangana

3.Aerrapogu David Yesudas s/o Late David Aerrapogu Kistaiah aged about 54 years occ:Pvt Em ployee R/o H.No:35-77/6,Plot No.23, BrudavanColony,Neredmet x road, Sainikpuri,Hyderabad,Telangana

4.Pole Nirmala w/o Late Pole Agustien D/o Late David Aerrapogu Kistaiah aged about 54 years occ: House wife R/o H.No:10-46/1 Vinayak Nagar,Balanagar,Hal, Hyderabad.

5.PA Vijitha w/o Late Pole Agustien D/o Late David Aerrapogu Kistaiah aged about 54 years occ: House wife R/o H.No:10-46/1 Vinayak Nagar,Balanagar,Hal,Hyderabad.

6. Arrapogula David Merlin w/o MJ Peter D/o Late David Aerrapogu Kistaiah aged about 61 years occ: House wife R/o H.No:4-55 Ambedkar Nagar,Veldanda village and Mandal of Nagarkurnool district.

...Plaintiffs

And

1.Tahsildar Kalwakurthy Mandal of Nagarkurnool District.
2.To Whom so ever it is concern

...Defendants

To.
All concerned

Where as the plaintiffs have filed the above Suit against The Tahsildar Kalwakurthy Mandal of Nagarkurnool District, and all concerned/ defendants for declaration that the plaintiffs are the legal heirs of Late Aerrapogu David s/o Late Aerrapogu Kistaiah R/o Kalwakuthy town and Mandal of Ngarkurnool District, The said suit stands posted on 19.12.2024 for appearance and if anybody is having interest or claim , you are hereby directed to appear before the above said Hon'ble court by 10:30 A.M on the said date in person or through advocate , otherwise the matter will be decided ex-parte on the material available on records.

// BY ORDER OF THE COURT//

Counsel for plaintiff.
P.SHIVA KUMAR
Advocate,
Kalwakurthy,Nagarkurnool Dist.
Cell: 9676792319

క్రీడలతోనే ఏకాగ్రత.. మానసిక ఉల్లాసం

- ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు
- ప్రారంభమైన ఆటల పోటీలు..



నవతెలంగాణ - ఊరుకొండ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని.. క్రీడల ద్వారా ఏకాగ్రత, శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని మాదారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు అన్నారు. శనివారం ఊరుకొండ మండలంలోని మాదారం ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి కప్ 2024 ఆటల పోటీలు కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఫిజికల్ డైరెక్టర్ జంగమ్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆటల పోటీలు నిర్వహించని గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన టీములు డిసెంబర్ 10 నుంచి 12 వరకు మండల స్థాయి ఆటల పోటీలు ఊరుకొండ మండలంలోని ఊర్కొండపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కలిగిన ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో మండల స్థాయి పోటీలలో పాల్గొనవచ్చునని.. క్రీడాకారులు తమ పేర్లను ఊరుకొండ పేట ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.జగన్ దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు.

తాగునీటి కోసం ధర్నా

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణంలో 12వ వార్డులో గత కొన్ని రోజులుగా తాగునీరు సరిగ్గా రాకపోవడంతో వార్డు ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2 నెలలుగా మిషన్ భగీరథ నీళ్ల సరిగ్గా రావడం లేదన్నారు. అదేవిధంగా కొల్లాపూర్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కట్టా శ్రీనివాస్ ముదిరాజ్, సుంకరి పురంధర్ మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణంలో చాలా వార్డుల్లో మంచినీరు రావడం లేదని అధికార యంత్రాంగం ఏమి చేస్తుందని వారు మండిపడ్డారు. ఏది ఏమైనా వీలైనంత త్వరలో తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం రమేష్ రాథోడ్, పరమేష్, ఎండి.ఇమ్రాన్, శేఖర్, వివిధ వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనపై కళాజాత

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని బస్టాండ్ ఆవరణలోని ప్రజాపాలనపై కళాకారుల ఆటపాట నృత్యంతో ప్రదర్శన చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్, పౌర సరఫరా శాఖ ఆదేశానుసారంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి సంవత్సర కాలంలోని ప్రజలకు అన్ని రకాలుగా ఉపయోగపడిందని చెబుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సిలిండర్లకు రూ.500లకే, ఉచిత కరెంటు ఇస్తున్నట్లు, అదేవిధంగా సన్న బియ్యం వడ్లకు బోనస్‌గా రూ.500 ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని వారు తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న పథకాల గురించి పాట రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలోని కళాకారులు రేలారేలే శివనాగులు, బుద్ధం భాస్కర్లి, చెల్లి కృష్ణ, రేణుక, పార్వతమ్మ, శివ, సికిందర్ ఉన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. సకాలంలో విధులు నిర్వహిం చాలని, ప్రసవాలు పెంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చే ఓపి సేవల గురించి, ఆరోగ్య కేంద్రంలో జరిగే ప్రసవాల గురించి అడిగి తెలుసుకుతన్నారు. మందుల నిల్వాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న దయాగ్నొస్టిక్ సేవల గురించి అడిగి కలుస్తున్నారు. ఆమె వెంట డాక్టర్ ఇస్మా యిల్, ఫార్మసిస్ట్ బాల రాజు, సూపర్వైజర్ మణి కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజ గోపాల్ సిబ్బంది ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు అయిన శ్రీ సుదాకర్ రెడ్డి s/o late p.యాదగిరి రెడ్డి age 44 సం॥లు R/o నేదునూర్ (v) కందుకూర్ మండలం రంగారెడ్డి జిల్లా అయినా నా క్లయింట్ గడ్డంపల్లి గ్రామం తెల్కపల్లి మండలం నాగర్‌కర్నూల్ జిల్లా అయినా గడ్డంపల్లి గ్రామ శివారులో గల డాక్యుమెంట్ నెంబర్ 6566/2006,6557/2006,6558/2006 ఇట్టి డాక్యుమెంట్‌లో గల భూమి విస్తీర్ణం 3.25 కుంటలు ఇట్టి భూమిని తలారి అన్నపూర్ణ w/o j. యాదగిరి R/o బాలజీనగర్ సైదాబాద్ హైదరాబాద్ ఇంటి నెంబర్ 17-1-382/8n./40 ద్వారా విక్రమ ఒప్పందం చేసుకున్నాను. కావున ఇట్టి ఒప్పందం పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న క్రింది నెంబర్లకు సంప్రదించండి

సెల్ నెం : 8919725540,9848273522

V.SHANTHAIAH
B.A..,LL.B
ADVOCATE
NAGAKURNOOL -509 209
Cell : 9676501906

నేటి విద్యార్థి దశ రేపటి భవిష్యత్తుకు నాంది

- కళాశాల ప్రిన్సిపాల్ డి.సైదులు

నవతెలంగాణ - బల్మూరు

విద్యార్థులు ఉన్నత చదువు పట్ల శ్రద్ధ వహిస్తే ఉన్నత శిఖరాలను చేరవచ్చని, నేటి విద్యార్థి దశనే రేపటి భవిష్యత్తు కు నాంది అని కళాశాల ప్రిన్సిపాల్ డి.సైదులు అన్నారు. మండల పరిధిలోని కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ, ఉన్నత ఫలితాల లక్ష్య సాధన దిశగా ఇంటర్మీడి యట్ విద్య ప్రాదాన్యత, 90రోజుల ప్రణాళికను అమలులో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్, స్లిప్ టెస్ట్, గ్రాండ్ టెస్ట్, హోంవర్క్ చేయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మట్లాడుతూ మా పిల్లల భవిష్యత్తుకై దశ దిశ నిర్దేశించినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఒక సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యా పకులు శోభారాణి, అనిత, శైలజ, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, లైబ్రరీ సయ్యద్, అధ్యాపకులు మల్లేష్, సత్యం, రమేష్, కృష్ణ, విద్యార్థి తల్లిదండ్రులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం | డిసెంబర్ 08, 2024 | www.navatelangana.com

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- వీఆర్‌ఏల జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్




నవతెలంగాణ - నారాయణపేట

వీఆర్‌ఏల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని వీఆర్‌ఏల జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ డీకే అరుణ, నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20,555 మంది వీఆర్‌ఏలలో 16,758 మందిని జీవో నెంబర్ 81, 85 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ అమలు చే స్తున్న రాష్ట్ర ప్రభుత్వం, 61 సం. పైబడిన 3,797 మంది వీఆర్‌ఏల వారసులకు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని వారికి 16 నెలలుగా నెలకు కేవలం రూ.10, 600ల వేతనం ఇస్తున్నారని అన్నారు.వెంటనే అర్హత బట్టి ప్రభుత్వ ఉద్యో గాలు ఇప్పించాలని కోరారు. ఇప్పటికి 61 నుంచి 80 సంవత్సరాలు వయస్సు పై బడినప్పటికి తహసీల్దార్ కార్యాలయాలలో తమ వారు బదులు మేము విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీఆర్‌ఏ వ్యవస్థలో రిటైర్మెంట్ లేదని, 61 సంవత్సరాలు వయస్సు పైబడిన వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వా లని కోరారు. గత ప్రభుత్వం జాప్యం చేయడం కారణంగా తమకు చాలా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తర తరాలుగా పనిచేస్తున్న తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ నాయకులు, బోయనర్సిములు,అచలానందం, ఆంజనేయులు, రాజు వెంకట్రాములు, కే.నర్సిములు. నర్సమ్మ, వివిధ మండలాలకు చెందిన వీఆర్‌ఏలు పాల్గొన్నారు .

పీజీ కళాశాలను ఏర్పాటు చేయాలని ..

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో పీజీ కళాశాలను ఏర్పాటు చేయాలని, బీసీ హాస్టళ్లకు సొంతభవనాలను నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భో జనం అమలు చేయాలనీ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.చిట్టెం పర్నిక రెడ్డికి వినతి పత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నారా యణపేట జిల్లా కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు పై చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాలో ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసి పై చదువుల కోసం మహబూబ్‌నగర్, హైదరాబాదు లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, పేద, మధ్య తరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పై చదువులకు వెళ్లలేక మధ్యలోనే చదువు ఆపేస్తున్న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పీజీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఈ ప్రాంత విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రాలేకపోయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పీజీ కళాశాలను ఏర్పాటుచేసి తక్షణమే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.వెంకటేష్ , జిల్లా నాయకులు పార్వతి , నాయకులు తిరుమలేష్ , అజయ్ ,బి.తిరుమలేష్ , హేమలత , అరుణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



నవతెలంగాణ - మరికల్

కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు.. డీపీఆర్‌ఓ రషీద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శనివారం మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట, జిన్నారం, పసుపుల , గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటల ద్వారా ప్రజలకు ప్రజా పాలన ప్రగతి పాలన - ప్రజా విజయోత్సవాల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహించిన కళాప్రదర్శన పల్లె ప్రజలను ఆకట్టుకుంది. రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పెద్ద చింతకుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పసుపుల పంచా యతీ కార్య దర్శి రమేష్, జిన్నార గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు ,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవి శంకర్ , కిరణ్, నరసింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ జ్యోతి, సుగుణ, జహీర్ , తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ - క్రిష్ణా

ఇటీవలే కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కృష్ణ గ్రామానికి చెందిన షేక్ సర్ఫరాజ్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. శనివారం ఎమ్మెల్యే తన నివాసంలో నూత నంగా ఎన్నికైన యూ త్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని యువకులను, కాంగ్రెస్ నాయకులను ఏకం చేస్తూ త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి నిరంతరం ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు రాజప్ప గౌడ, పల్లె సురేష్, శంకర్ గౌడ, సిద్రం, ఆసీఫ్, తిమ్మన్న, నాగేంద్ర ,శాంత్రప్ప, విరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఈడీఎం విజయ్ కుమార్



నవతెలంగాణ - నర్వ

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కేంద్రం పునఃప్రారంభం కావడం జరిగిందని, ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలోని ఆధార్ కేంద్రంతో పాటు మీ సేవ కేంద్రాలను డిస్ట్రిక్ట్ మేనేజర్ రాంమోహన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజల సౌకర్యార్థం కోసం మళ్లి ఆధార్ సేవలను ప్రజలలోకి తీసుకురావడం జరిగిందని , వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్‌సెంటర్‌లో అందిస్తున్న సేవలపై వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు.. ఎక్కడ కేటాయించిన మీ సేవ కేంద్రాలను అక్కడే నడిపించి సులభంగా సేవలను అందించాలని అన్నారు.

అటెండర్‌కు సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంక్ లో పనిచేస్తున్న అటెండర్ సాబన్న మక్తల్ పట్టణంలోని ఏపీజీవీపీ బ్యాంక్‌కు బదిలీపై వెళ్ళారు. చిన్న పొర్ల గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంకులో బదిలీపై వెళ్లిన అటెండర్ సాబన్నకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో బ్యాంక్ మేనేజర్ దుర్గ ప్రసాద్ , క్యాషియర్ గోపీనాథ్ , ఫీల్డ్ ఆఫీసర్ స్వాతి , క్రాంతి , బ్యాంక్ మిత్ర సభ్యులు సుజాత , గణేష్ , అనిత , రాజు , రాధిక , రవి , కంకిరెడ్డి , వెంకటేష్ , రాజు , గుడిసె వీవీకె రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘన నివాళి

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఎడవల్లి గ్రామానికి చెందిన చింతపల్లి బుడ్డ కిష్టప్ప మృత దేహానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేటజిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి మంజూరైన అంబులెన్స్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి శనివారం జెండా ఊపీ ప్రారంభించారు. ప్రజాపాలనలో భాగంగా నారాయణపేట జిల్లాకు నాలు గు 108 అంబులెన్స్‌లను కేటాయించడం జరిగిందని, అందులో భాగం గానే దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఒక అంబులెన్స్‌ను కేటా యించినట్లు తెలిపారు. జెండా ఊపీ నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. అంబులెన్స్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. 24గంటలు దామరగిద్ద మండల ప్రజలకు అందుబాటులో ఉండి ఉచిత సేవలు అందిస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, జనాభాను దృష్టిలో ఉంచుకొని దామరగిద్దకు కొత్త అంబులెన్స్ ను ప్రారంభి ంచడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారిని కే.సౌభాగ్య లక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓఎస్, శైలజ, దామరగిద్ద పీహెచ్ సీ వైద్య ఆరోగ్య సిబ్బంది ,బిక్షపతి డీపీఓ, వసంత కోఆర్డినేటర్, బాలరాజు, దామ రగిద్ద పీఏ సీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, దామరగిద్ద మాజీ సర్పంచ్ శరన్ నాయక్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్




నవ తెలంగాణ - నర్వ

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలనకు మూల స్తంభమైన ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై హెచ్‌ఎం పర్యవేక్షణలో అవగాహన కల్పిం చారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. సాధారణ ఎన్నికల నిర్వహణ ఎలా ఉంటుందో అదే ధంగా పోలింగ్ స్లిప్స్,కరపత్రాలు,మాదిరి బ్యాలట్ పత్రాలు ఉపయోగిస్తూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ముందు రోజు ప్రచారం నిర్వహించారు. సాధారణ ఎన్నికల ప్రక్రియను తలపించేలా ఫోటోలు ముద్రించిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బూత్స్, పోలింగ్ కంపార్ట్ మెంట్స్ తదితర వాటిని ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. పదవ తరగతి నుంచి 6 మంది విద్యార్థినీ, విద్యార్థులు లావణ్య, అనూష, అజహర్, రహీం, భూమిక, శివలీలలు అభ్యర్థులుగా పోటీ చేశారు. అత్యధిక ఓట్లను పొంది అజహర్ విజయం సాధించారు. ఎన్నికల సిబ్బంది అయిన పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓ లుగా కూడా విద్యార్థులే వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపా ధ్యాయులు పీ.మధుసూదన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉంటుందో విద్యార్థులకు అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మన్యం, సురేష్‌లు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. రాబోయే మూడు, నాలుగేళ్లలో వయోజ నులుగా మారి ఓటు హక్కును వినియోగించుకోబోతున్న చిన్నారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు నిర్వహిస్తూ విద్యార్థులకు సులభతరమైన పద్ధతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానో పాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యా యులు మన్యం, రఘు, ప్రకాష్, రాజు, మల్లేష్, మురళి ప్రసాద్,శ్రీశైలం, సురేష్, విజయ్ కుమార్,స్వరూప, స్నేహ మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం




నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలో గ్రామ స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలను శనివారం సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్‌రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఫోరం మహేష్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోహ పడతాయి అన్నారు ఈ నెల ఏడు నుంచి 9 తేదీ వరకు గ్రామ పంచాయతీ స్థాయి 10 నుంచి 12 వరకు మండల వస్తాయి 16 నుంచి 21 వరకు జిల్లా సాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అవసలోని పల్లి గ్రామంలో సీఎం కప్ క్రీడా పోటీలు పంచాయత్ కార్యదర్శి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , కాంగ్రెస్ ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు కొప్పు లింగం , రాఘవేంద్ర గౌడ్‌లతో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో శనివారం కనుమనూరులో గ్రామీణ స్థాయి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఎంఈఓ మనోరంజని మాట్లాడుతూ ఓటమి ,గెలుపు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ , వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, వెంకటేష్, జ్యోతి, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, సెక్రెటరీ రమేష్ కుమార్, గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్ ప్రధాన లక్ష్యం : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే పోలీసులను సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడరాదని, గృహహింసకు గురైనచో ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేస్తామన్నారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫోటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.

వరుసగా ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగతనాలు



నవతెలంగాణ - క్రిష్ణా

మండలంలోని కుసుమూర్తి గ్రామ శివారులో వరుసగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగతనాలు జరుగుతున్నాయని ఆ గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం గ్రామానికి చెందిన కురువ తాయప్ప వ్యవసాయ పొలంలో ఉన్న 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ను గుర్తుతెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ లైన్లను బంద్ చేసి ట్రాన్స్‌ఫార్మరను విప్పి దాని లోపల ఉన్న విలు వైన కాఫర్ వైరును దొంగలించారని, ట్రాన్స్‌పార్మర్ వస్తువులు ఆయిల్‌తోపాటు కాపర్ వైర్ చోరీ చేశారని పేర్కొన్నారు. దుండగులు గత నెలలో ఇదే గ్రామ శివారులో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌లలో కాఫర్ వైరును ఎత్తుకెళ్లగా అదేశివారులో వరుసగా రెండో సారి కూడా మళ్లీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లలో కాఫర్ వైరును ఎత్తుకెళ్లడంతో ఆ గ్రామ రైతులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. దాని విలువ దాదాపు రూ.2లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. దీంతో పంట పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయి వరిమడులకు నీరందక ఎండిపోయే ప్రమా దం ఉందని, దీంతో తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నష్టపోయిన రైతును ఆదుకోవాలని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా చిట్టెం దంపతుల వివాహ వార్షికోత్సం



నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,చిట్టెం సుచరిత దంపతుల వివాహ వార్షికోత్స వేడుకలను శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వారి దాంపత్య జీవితం ఎల్లకాలం కళకళలాడి నిండు నూరేళ్ళ వర్ధిల్లాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ.నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు జుట్ల చిన్న హనుమంతు, మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ , హుస్సేన్ , మొగిలప్ప, జగ్గలి రా ములు, మాగ నూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి ,మాజీ సర్పంచి హుస్సేన్ ప్ప, బీఆర్ఎస్ నాయ కు లు పన్నెకారి రాజు , జుట్ల సాగర్ , పురుషోత్తం గౌడ్ ఈశ్వర్ యాదవ్ , బండారి ఆనంద్, ఎండీ సాదిక్ బాల్చాడు రాజు,సుతారిరవి, భాస్కర్ పాల్గొన్నారు.

కేజీబీవీని పరిశీలించిన ఎంఈఓ



క్రిష్ణా : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా నిలయాన్ని మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ పరిశీలించారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు.. విద్యా నిలయాన్ని సందర్శించి పాఠశాల గదులను వంట గదులను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని సూచించారు. విద్యార్థినీయులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహార భోజనాన్ని అందించడం ముఖ్యమని ఆ యన పేర్కొన్నారు. విద్యార్థులకు భోజనాన్ని వండి ంచక ముందు ఉపాధ్యాయులు భోజనాలను తిని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా నిలయ ప్రత్యేక అధికారిణి షాలిని, ఉపా ధ్యాయులు, వంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాదానికి గురైన ..

కాటన్ మిల్లును పరిశీలించిన ఎంపీ



నవతెలంగాణ - నారాయణపేట

ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన లక్ష్మీ కాటన్ మిల్లును మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ శనివారం పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు, ఎంత నష్టం వాటిల్లిందని లక్ష్మీ కాటన్ మిల్ యజమానులతో మాట్లాడి వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చూస్తా మని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



నవతెలంగాణ - మక్తల్

ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని కోరుతూ.. డిసెంబర్ 10న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. శనివారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారీతోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరీకి గురి చేస్తున్నారని వేదన వ్యక్తం చేశారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18 వేలు వెంటనే అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నేతలు పుంజనూరు ఆంజనేయులు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

10న చలో వైద్య కమిషనరేట్




నవతెలంగాణ - నారాయణపేట

ఆశా కార్యకర్తల 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న లెప్రసి, పల్స్ పోలియో బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిసెంబర్ 9న జరిగే అసెంబ్లీ సమావేశాలలో అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 10 న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఆశా యూనియన్ కోటకొండ పీ హెచ్ సీ నాయకులు కోట కొండ పీహెచ్సి వైద్యాధికారి ప్రతిభకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఆశాయూనియన్‌నాయకులు అంజమ్మ, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ ..

వికలాంగుల పింఛన్‌ను రూ. 6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిసెంబర్ 10న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజ యవంతం చేయాలని ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కాశప్ప పిలుపు నిచ్చారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో ఛలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ జిల్లా సహాయ కార్యదర్శి బాల రాజ్, బసవరాజ్, పేట జిల్లా అధ్యక్షులు కథలు, జిల్లా నాయకులు గోవిందు, మల్లేష తదితరులు పాల్గొన్నారు.


"నిరసన దీక్షను విజయవంతం చేయాలి "



నవ తెలంగాణ - నర్వ

317 జీవో నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధారంగా కేటా యిం పులు జరపాలని కోరుతూ ఆది వారం హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన మహా నిరసన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీశైలం,ప్రకాష్ లు అన్నారు. శనివారం నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరసన దీక్ష కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్క రించారు. నిరసన దీక్ష కార్యక్రమానికి ఉద్యోగ,ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్య లో హాజరై తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీశైలం, ప్రకాష్, మధుసూదన్,రాజు, రఘు, మన్యం,మురళీ ప్రసాద్, విజయ్ కుమార్, మల్లేష్ సురేష్,స్నేహ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయానికి విరాళం



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని రైచూర్ రోడ్డులోని సరస్వతి గుడి నిర్మాణానికి మరికల్ గ్రామానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురటి హరితేజ రూ.51,000ల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ కొండారెడ్డి మాట్లాడుతూ సరస్వతి అమ్మవారి ఆశిస్సులు మీపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో రాజమూర్ కొండారెడ్డి, గోబ్బరి జగదీష్, కే నారాయణ, కే కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

హోమ్ గార్డ్స్ స్థాపన దినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్న హోమ్ గార్డ్స్ శనివారం జోగు ళాంబ గద్వాల జిల్లా హోమ్‌గార్డ్స్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. హోమ్‌గార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు హోంగార్డులకు సంతోషంగా ఉన్నాయన్నారు. హోమ్ గార్డుల దిన భత్యం రూ.921 నుంచి రూ.1000కి పెంపు.వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుంచి రూ. 200కి పెంపు. విధుల నిర్వహణలో సహజ మరణం పొందినా లేదా ప్రమాదవశాత్తు మరణం కలిగిన హెూమ్ గార్డ్స్ కుటుం బాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడం,ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్‌ను హోమ్ గార్డ్స్‌కు వర్తింపచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇవన్ని కూడా జనవరి నెల 2025 నుండి అమలు లోనికి వస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డు ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ విజయ భాస్కర్, హెూంగార్డ్స్ రాజ శేఖర్, పరశురాముడు, కృష్ణ, యుగంధర్, ఈశ్వరమ్మ, సురేఖ, ప్రమీల, కురుమన్న బి.కృష్ణ, శ్రీనివాస్, నిజాముద్దీన్, హుస్సేన్ లు పాల్గొన్నారు.

ఎస్ఎన్ఎస్ కంపెనీ కాలుష్యంపై..

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలో ఉన్న కంపెనీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్ఎన్ఎస్ కంపెనీపై చర్యలు శేకుపల్లి , కొండేరు,జింకలపల్లి, శేకుపల్లి, దువాసిపల్లి, వీరాపురం, పూటన్ దొడ్డి, మునగాల,గ్రామాల నుంచి దాదాపు 200మంది ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి ఎర్రవల్లి మండలం తహసీల్దార్ నరేష్‌కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తాగేనీటిని, పంటపొలాలను,పీల్చేగాలిని విషపూరితం చేస్తూ జనం శవాలపై సొమ్ములు ఏరుకుంటున్న కంపెనీపై కఠిన చర్యలు తీసుకో వాలని వినతిలో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని, నదీజలాల కాలుష్య నియంత్రణ చట్టాన్ని యథేచ్ఛగా కాలరాస్తున్న ఎస్ఎన్ఎస్ కంపెనీని శాశ్వతంగా మూసి వేయాలని కోరారు. వారం క్రితం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం తహసీల్దార్ ఎస్ఎన్ఎస్ కంపెనీ దగ్గరికి పోతే కంపెనీ వారు 10నిమిషాలు అక్కడే ఉన్న గేట్ కూడా ఓపెన్ చేయలేదని తహసీల్దార్ చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేకుపల్లి మాజీ సర్పంచ్ జీ.రవీందర్ రెడ్డి , ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ భర్త జీ.శ్రీధర్ రెడ్డి , బిమే శ్వర్ రెడ్డి , కొండేరు మాజీ సర్పంచ్ వీరన్న ,ఎంపీటీసీ భర్త వీరన్న ,సుధాకర్ రెడ్డి ,బండి గోవింద్ ,కాంతరెడ్డి, సంజీవనాయుడు, రవి, ఉప్పరి వెంకటన్న మదిలేటి. కాషాపోగు, బీచుపల్లి, కుమార్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన

నవతెలంగాణ - మల్దకల్



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో బాలసభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు మత్తు పదా ర్థాలు ఉపయోగించడం వలన కలిగే దుష్ప్రభావాలపై నాటికలు , పాటలు దాదాపు 48 అంశాలలో ప్రదర్శన చేశారు. ఈ బాలసభ ఉద్దేశం పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఏదో నైపుణ్యం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలలో అందరు పాల్గొనాలని తద్వారా వారిలోని నైపుణ్యములు అభివృద్ధి చెంది మానసిక వికాసం కలిగి విద్యలో రాణించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల పాల్వాయి ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, కుర్తిరావుల చెరువు హెచ్ఎం క్రాంతి కుమార్ , ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్. భాస్కర్ ప్రదీప్ నాగేశ్వర్ రావు నాగరాజు వరలక్ష్మి, సుహాసిని పాల్గొన్నారు ..

దీపక్ ప్రజ్ఞాకు సన్మానం



నవతెలంగాణ - అయిజ రూరల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన ఎస్ఎ దీపక్ ప్రజ్ఞని అయిజ కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్లోని తన నివాసంలో కలిసి శాలువా , పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గిత్తల దేవరాజు, సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాండురంగ, జిల్లా సీనియర్ నాయకులు హనుమన్న ,తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం.. భోజనం అందించాలి

- తహసీల్దార్, ఎంపీడీఓ



నవతెలంగాణ - మల్దకల్

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని తహ సీల్దార్, ఎంపీడీఓలు అన్నారు. శనివారం తహసీల్దార్ ,ఎంపీడీఓల ఆధ్వర్యంలో శనివారం మండలంలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, మధ్యా హ్న భోజన వంట ఏజెన్సీ ,పీఈటీల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజ నంలో మెనూ పాటిం చాలని , శుభ్రతను పాటించాలని సూచించారు. మండల విద్యాధి కారి మాట్లా డుతూ మధ్యాహ్న భోజనంలో ప్రధానో పాధ్యాయులు, వంట ఏజెన్సీ వారు తప్పని సరిగా జాగ్రత్తలు పాటిస్తూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిం చాలని అదే విధముగా సీఎం కప్‌ను గ్రామ స్థాయిలో 7,8 తేదీలలో మండల స్థాయిలో 10,11,12 తేదీలలో కబడ్డీ ,ఖో ఖో , వాలీ బాల్ పోటీలు నిర్వహిం చాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు విధిగా పాఠశాల వేళలు పాటిం చాలని ,సరిగా పాఠశాలకు హాజరుకాని , ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ , పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణస్వామి దేవస్థానంలో అన్నదానం

నవతెలంగాణ -మల్దకల్

మండలంలోని సద్దనోని పల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వమించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ప్రతి శనివారం,అమావాస్య రోజు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయించారు. అన్న దాత బీరెల్లి గ్రామానికి చెందిన గౌని వెంకటకృష్ణారెడ్డి తండ్రి సర్వారెడ్డి స్వామి వారికి ఇచ్చిన ముక్కుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు, పూజారి కృష్ణయ్య ,పూజారి పాండురంగ స్వామి పాల్గొన్నారు.



వసతి గృహాలను చీకటి గృహాలుగా మార్చిన కాంగ్రెస్

- గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జీ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాజోలి మండలకేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను గురుకుల బాట ఇన్చార్జి కురువ పల్లయ్య ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కురువ పల్లయ్య మాట్లాడుతూ రాజోలి ఎస్సీ బాలుర హాస్టల్లో అధ్వానమైన పరిస్థితులు ఉన్నా యని అన్నారు. ఒకే రూమ్‌లోనే అందరూ ఉంటు న్నారన్నారు. సొంత బిల్డింగ్ అయిన ప్పటికీ మొత్తం బిల్డింగ్ పాడు పడిపోయిందని, విద్యార్థులకు బాత్రూం లేవు, విద్యార్థులకు పట్టించుకునే పరిస్థితి లేదని, ఏదో అన్నం పెడుతున్నారంటే పెడుతున్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు ఖజావలి, మత్తాలి మాధవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు అందించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ , పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని ఆలంపూర్ శాసన సభ్యులు విజయుడు, కలెక్టర్ బీ.ఎం.సంతోష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. స్వయం ఉపాధి కొరకు బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు రుణాలను మంజూరు చేసి వారికి ఉపాధికి కల్పించేందుకు బ్యాంకర్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కింద రుణాలను మంజూరు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలను గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. బ్యాంకు ఉన్నత అధికారులు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గంలో రుణ మేళాలు నిర్వహించి ఎక్కువ మందికి రుణాలు అందించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి గడువు సమీపిస్తున్నందున లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంక్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వివిధ పథకాల క్రింద కేటాయించిన యూనిట్లు మంజూరు అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లు మంజూరు అయ్యాయి, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలోని బ్యాంకులు అవసరమైన రుణాలు అందచేస్తున్నాయా? లేదా? అనే విషయాలను లీడ్ బ్యాంకు మేనేజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర, పిఎంఈజిపి, పీఎం విశ్వకర్మ పీఎం స్వానిధి, ఎస్ఎంఈ పథకాల ద్వారా ఉపాధి కల్పించే విధంగా యువతకు విరివిగా రుణాలను అందించాలన్నారు. అర్హులైన వారికి రుణాలు అందించి వారికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈనెల 21న వనపర్తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా వృత్తి నైపుణ్యం, రుణ మేళా, జాబ్ మేళాలు నిర్వహించి స్వయం ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రుణాలకు సంబంధించి గ్రౌండ్ చేసిన రుణాలకు బ్యాంకర్లు వెంటనే యుటిలైజేషన్ సర్టిఫికెట్ జారీ చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన లక్షాల మేరకు విరివిగా రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న పథకాలపై శాఖల వారిగా సమీక్షించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ, వైద్యశాఖ, విద్యాశాఖ, జిల్లా శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ, ఎస్సీ ఎస్టీ బీసీ శాఖలు, పంచాయతీ శాఖ, పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, తదితర శాఖలు అమలు చేస్తున్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యా శాఖలో మధ్యాహ్న భోజనం, పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. మిషన్ భగీరథ నీటిని అన్ని పాఠ శాలలకు అందించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందే విధంగా అధికారులుకృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేశవులు,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమి షనర్లు, బ్యాంకర్లు, కౌన్సిలర్లు దిశ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లో రాణించాలి : ఎంపీ



నవతెలంగాణ - ధరూర్

యువత రాజకీయాల్లో రాణించాలని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి సూచించారు. నేషనల్ యువజన కాంగ్రెస్ ఎన్నికల భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి ఎన్నికలలో జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్ తిరుమలేష్ ,కార్యవర్గ సభ్యుల విజయోత్స ర్యాలీని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, జెడ్పీ మాజీ చైర్పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియో జకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సీనియర్ కౌన్సిలర్, గంజిపేట్ శంకర్,జమ్మిచేడు వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ గద్వాల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లోని మహనీయుడి విగ్రహానికి పూల మాలలు వేసి, కృష్ణవేణి చౌక్ పాత బస్టాండ్ లోని రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహా లకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, సీని యర్ నాయకులు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుకన్య జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ జనరల్ సెక్రెటరీ కేఎంఎస్ ఏసన్న, శ్రీకాంత్,గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి ధరూర్ రవి, అజయ్, తాలూకా ఉపాధ్యక్షులు మాచర్ల లక్ష్మణ్,రహీం జాబ్రే, వంశీ కుమార్,అలంపూర్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ గణేష్, ఇటిక్యాల మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సంకటి రాజేష్,వినయ్, ఉండవల్లి అధ్యక్షుడు మధు, మానవపాడు అధ్యక్ష,ఉపాధ్యక్షులు శేఖర్, పురుషోత్తం, వడ్డేపల్లి ఉపాధ్యక్షులు మహేష్ అలంపూర్ ఉపాధ్యక్షులు ప్రకాష్, ధరూర్ మండల అధ్యక్షుడు సమీర్ కేటిదొడ్డి మండల ఉపాధ్యక్షులు భీమేష్, జంబయ్య గట్టు మండలం అంబేద్కర్,భాస్కర్, మల్దకల్ మండలం జగదీష్, వినోద్,రవి లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ యువత విద్యతోపాటు రాజకీయ అవగాహన సేవా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీకి పటుగొమ్మలా పని చేయాలన్నారు. నూతన అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లా డుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి అవకాశం కల్పించిన జెడ్పీ మాజీ చైర్పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్ సరిత తిరుపతయ్య, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ప్రోత్సాహంతో వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా బాధ్యతలు నిర్వహిస్తానన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఇసాక్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకటరామిరెడ్డి, మధు సూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, డీటీడీసీ నర్సింహులు, రాష్ట్ర యువ నాయకులు కేఎంఎస్ శ్రవణ్ కుమార్, భాస్కర్ యాదవ్, అల్వాల్ రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ, డీఆర్.శ్రీధర్, పాతపాలెం ఆనంద్ గౌడ్, జమ్మిచేడు సురేష్,కుర్వ శ్రీనివాసులు,మహేష్, నాగరాజు, జమ్మిచేడు ఆనంద్, మాజీ తాలూకా అధ్యక్షులు దినేష్, ఇమాన్యుల్, తిమోతి, కొటేష్, సద్దనోంపల్లి గోపాల్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, పుడూర్ ఈశ్వర్,రాంచంద్రారెడ్డి, చిన్నపాడు ఆంజ నేయులు, చింతరేవుల సురేష్,గుడ్డెందొడ్డి నర్సింహులు, జంగిలప్ప ఆ గ్రామాల, మండల తాలూకా జిల్లా యువ జన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు...

ప్రభుత్వాస్పత్రులకు ..


సొంత భవనాలు నిర్మించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యల పరిష్కరించాలని గద్వాల ఎంఆర్ఓ మల్లికార్జున్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలు నిర్మించకుండా నాణ్యమైన వైద్యం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలు లేకపోవడం వల్ల వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించడం లేదని అన్నారు కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సంవత్సరాల తరబడి నిర్మాణంలో కొనసాగుతూనే ఉన్నదని, ప్రస్తుత ఆసుపత్రి కూడా అద్దె భవనంలో అది కూడా ఒక గదిలో మాత్రమే నిర్వహిస్తున్నారని అన్నారు. రామ్ నగర్,ఒంటెలపేట లలోని ఆసపత్రులు అద్దె భవనాల్లో కొనసాగుతుండగా బుర్ద పేట లోని పట్టణ ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ టీబీ భవనం లో కొనసాగుతున్నాయని అన్నారు గద్వాల మండలం, పట్టణ జనాభా కలిపి దాదాపు లక్షన్నర జనాభా ఉంటుందని అదనంగా ఒకపీహెచ్‌సీని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పల్లె,బస్తి దవాఖానాలకు నైట్ వాచ్ మెన్ లు లేకపోవడం వల్ల ఆసుపత్రులకు భద్రత లేక అసాంఘిక శక్తులు ఆసుపత్రులపై దాడి చేసి విధ్వంసం సృష్టిస్తున్నాయని, రాం నగర్ లోని బస్తీ దవాఖానాలో ఆరు బయట నిత్యం మద్యం బాటిల్స్ దర్శనమిస్తున్నాయని, అంతటితో ఆగక ఆసుపత్రిలోని ల్యాబ్ లు డోర్ల అద్దాలను ధ్వంసం చేశారని అన్నారు ఒంటెల పేటలో అద్దె భవనంలో కొనసాగుతున్న పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం భవనం పెచ్చులు ఊడి రోగులపైన పడుతున్నదని, దీనివల్ల రోగులు ఆసుపత్రికి రావడం మానేశారని అన్నారు. పల్లె, బస్తీ దవా ఖానాలలో 98 రకాల మందులు అందుబాటులో ఉండాల్సిందిగా కేవలం 25 నుండి 30 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని కొన్ని ఆస్పత్రులలో 15 నుండి 20 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నా యని అన్నారు అన్నారు రోగుల సంఖ్య కు అనుగుణంగా సిబ్బందిని నియ మించకపోవడం వల్ల ఆసుపత్రులు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రామ్ నగర్ లోని బస్తీ దవాఖానా ప్రవేశ ద్వారంలో మల మూత్ర విసర్జనలు చేస్తుండడం వల్ల రోగులు ఆస్పత్రికి రావడానికి ఆసక్తి చూపడం లేదన్నారు ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందులు ల్యాబ్ టెక్నీషియన్ లు ఫార్మసిస్టులు లేకుంటే రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు ఏ విధంగా వసారని ప్రశ్నించారు. కనీసం మంచినీరు మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు రోగులకు అందుబాటులో ఉంచడం లేదంటే ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత దయనీయ స్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసి తగినంత సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాసుపత్రుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గంజిపేట ఆంజనేయులు ఇంతియాజ్ ఖాజా మియా, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ ఎంపీకి ఘన స్వాగతం



నవ తెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లాకు ఎంపీ మల్లు రవి కలెక్టర్ కార్యాలయానికి గద్వాల పలు అభివృద్ధి గ్రామీణ అభివృద్ధి సంస్థ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శుభ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం పలికిన జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి సరిత తిరుపతయ్య గట్టు మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి కృష్ణమూర్తి రిటైర్డ్ ఎం ఈఓ సత్యనారాయణ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

గ్రామీణ కళలను కాపాడుకోవాలి

- ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకం అంజన్న





నవతెలంగాణ -అలంపూర్

అలంపూర్ పట్టణంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్తేజంగా కొనసాగింది. విద్యార్థినీ విద్యార్థులకు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా పోటీలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా శని వారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకం అంజన్న, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు, మండల విద్యాధికారి అశోక్ కుమార్, వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, జిహెచ్ఎం బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆనాటి సాంప్రదాయ కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆటపాట ప్రతి ఒక్కరిలో ఉత్తే జాన్ని నింపుతుందన్నారు. సాహిత్యం కళలు సమా జ చైతన్యానికి ఎంతో ఉపయో గపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిభ పోటీల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో రచయితలుగా, కవులుగా, కళాకారులుగా, ఉపన్యాసకులుగా, ప్రజా కళాకారులుగా ఎదిగే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం, వినోదం, వికాసం సమపాలలో అందించడం వల్ల సమాజం పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో ముందుకు వెళ్లాలని, మూఢనమ్మకాలను విడనాడి సైన్సును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆడాలి పాడాలి, చదవాలి ఎదగాలి సమాజంలో ఉన్నతంగా జీవించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు ప్రదర్శించిన చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ రెడ్డి, ధర్మరాజు, అధ్యాపకులు సుధారాణి, ఎస్ రాముడు, డి రాజు, ఎమ్ రాముడు, రేణుక, ఆయా మండలాలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అరుణకుమారి, సువర్ణ జ్యోతి, పార్వతమ్మ లక్ష్మి, స్వప్న, రాజారెడ్డి, మహబూబ్ సాబ్, సుశీలమ్మ, భరత్, వెంకటస్వామి, దేవేందర్, శ్రీకాంత్, సోమన్న, శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శి అలీ అక్బర్ ఆశన్న కళాకారులు ఈదన్న నరసింహ రాజు జగ్జీవన్ నాగేంద్ర బద్రి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



గట్టు : మండలం మల్లంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి, మారెమ్మ జాతర సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు శనివారం స్వామి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆశీస్సులను పొందారు. అంతకుముందు, బాసు హనుమంతు నాయుడుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వీరివెంట, తిమ్మప్ప, లక్ష్మన్న, బ్రహ్మయ్య, వెంకటేష్ ,కుంటి తిమ్మప్ప, సురేష్, రాముడు, మురకి గౌడ్, గోవిందు, బాసు గోపాల్, పొగాకు ఈరన్న, మద్దిలేటి, ఆంజనేయులు, రాజు, ఉడుత నరసింహులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై..

టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడులు

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో కొంత మంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించి 8 మంది వ్యక్తులను పట్టు కున్నారు. వారి వద్ద నుం చి రూ.19,000ల నగదు, 10 బైక్‌లు, 04 సెల్ ఫోన్లు , పేక ముక్క లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 8 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

ఆర్.తిరుమలేష్‌ను కలిసిన..

నందిన్నె గ్రామస్తులు

నవతెలంగాణ - ధరూర్

నేషనల్ కాంగ్రెస్ యువజన జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా ఆర్.తిరుమలేష్ ఎన్నికైన సందర్భంగా నందిన్నె గ్రామస్తులు నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుమలేష్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్, చింతల కుంట జనార్థన్, పరుశరామ్, గోకారప్ప, కృష్ణ, రంగస్వామి పాల్గొన్నారు.



ఫర్టిలైజు దుకాణాలను తనిఖీ

నవతెలంగాణ- తాడూర్

తాడూర్ మండలం ఐతోల్ గ్రామంలో తాడూర్ మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ రెడ్డి విత్తన దుకాణాలను శనివారం తనికీ చేశారు. అనంతరం మాట్లాడుతూతనికీలో భాగంగా ఆగ్రో రైతు సేవా కేంద్రం ఐతోల్ నందు వరి పంటకు సంబంధించిన 3 రకాల వరి విత్తనాలను నాణ్యతా ప్రమాణాలను తెలుసుకోవడానికి గాను నమూనాలను తీసి, ల్యాబుకు పంపారు.విత్తన డీలర్లు నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని, రికార్డులను



సక్రమంగా నిర్వహించాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు

డీ 82 కాలువకు మరమ్మత్తు పూర్తి..



నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్ర సమీపంలోని లక్ష్మాపురం కట్ట సమీపంలోని అక్విడెడ్ వద్ద తరచూ గండిపడి తెగుతున్న కే ఎల్ ఐ డి82 కాల్వకు జెఈ మహేష్ ఆధ్వర్యంలో మరమ్మత్తు పూర్తి చేశారు. చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు జె ఈ పేర్కొన్నారు.

వెల్దండ మండలానికి నూతన అంబులెన్స్ సర్వీస్..



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండలానికి అత్యవసర పరిస్థితులలో అవసరమైన అంబులెన్స్ సర్వీస్ శనివారం నుంచి అందుబాటులో వచ్చింది. అంబులెన్స్ సర్వీస్ ను వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి , సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవి యాదవ్ తదితర మండల నాయకులు శనివారం ప్రారంభించారు. మండలం మీదుగా జాతీయ రహదారి ఉండడంతో తలచు ప్రమాదం జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర పరిస్థితులలో అవసరమైన అంబులెన్స్ కేటాయించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను,తిరుపతి రెడ్డి, పురుషోత్తం, కిష్టాల్, వెంకటయ్య, మల్లయ్య అంబులెన్స్ సర్వీస్ ఈఎంపీ మల్లేష్, రవి, శ్రీనివాస్ ,పైలెట్ అరవింద్, అజయ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

తాపీ మేస్త్రి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వంగూరు

ఎన్నో సంవత్సరాల నుంచి తాపీ మేస్త్రి పని చేస్తూ గుండెపోటుతో వారం రోజుల కిందట పనిలో ఉంటూ మృతి చెందిన సంఘటన తెలుసుకొని మేస్త్రి సంఘం అధ్యక్షులు బండపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాపీ మేస్త్రీ విధులు నిర్వహిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలిగిన వారి కుటుంబానికి తప్పకుండా తమ వంతు ఆర్థిక సాయం ఉంటుందని వారు తెలియజేశారు. త్వరలో గుర్తింపు కార్డు ప్రమాద బీమా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మేస్త్రి అందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోటంలో ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రిల సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీను, కోశాధికారి ఆంజనేయులు, బలరాం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



అతిథి అధ్యాపకునికి డాక్టరేట్

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వరీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులలో కామర్స్ అతిథి అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఉప్పునుంతల శివకుమార్ ఇటీవల పీహెచ్‌డీ అవార్డు పొందారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రవి పరంగి కళాశాల సిబ్బంది సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో సన్‌రైస్ విశ్వవిద్యాలయం డాక్టర్ కృష్ణ దూబే ఆధ్వర్యంలో 'ఏ స్టడీ ఆన్ ఎఫెక్ట్ ఆఫ్ ప్రైసింగ్ అండ్ గ్రేడింగ్ ఐపీఓస్ పర్ఫామెన్స్ ఇన్ ఇండియా' అనే అంశం పైన డాక్టరేట్ పట్టా పొందడం హర్షించదగిన విషయమని అన్నారు.

ఈ మారుమూల నల్లమల ప్రాంతంలో ఉన్న కళాశాల అభివృద్ధికి డాక్టరేట్ పట్టా పొందిన అధ్యాపకుల పాత్ర ప్రముఖమైనదని అన్నారు. ప్రస్తుతం అన్ని కోర్సులో పీహెచ్‌డీ పట్టా పొందిన అధ్యాపకులు ఉండడం ఇటు కళాశాలకు మంచి పేరు రావడంతో పాటు విద్యార్థులకు సైతం ఎంతో మేలు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులైన డాక్టర్ ధూప్ సింగ్ లకావత్, డాక్టర్ కే.అశోక్ కుమార్, డాక్టర్ జి.లక్ష్మా గౌడ్, అధ్యాపకేతర సిబ్బంది వి.నరసింహారావు, బి.నర్సింహులు, శివమ్మ, ఫర్జానా బేగం, చాంద్ బీ, రేణుక, ఆంజనేయులు, ప్రేమ్ నాయక్, కృష్ణ తదితరులు అభినందించారు.



వైభవంగా నాగ దేవతల విగ్రహ ప్రతిష్ట

తొగుటవీర క్షత్రియ సేవ సంఘం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా తొగుటవీర క్షత్రియ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నాగదేవతల విగ్రహ ప్రతిష్టను వైభవంగా నిర్వహించారు. శనివారం విరివింటి పవన్ కుమార్ శర్మ, వేద బ్రాహ్మణ బృందం వారిచే నాగుల విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు.రంగం బుడ్డయ్య, రంగమ్మ దంపతులు, రంగం కరుణాకర్, పల్లవి దంపతులు బలుపరి పుల్లయ్య, శోభ కుటుంబ సభ్యులచే ప్రత్యేకంగా నాగ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విరివింటి రామచంద్ర శర్మ జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ ఆయన కుటుంబ సభ్యులు చేశారు. కార్యక్రమంలో పద్మనాభం, కృష్ణయ్య, రాజేష్, మంగనూరు గ్రామస్తులు, యువత, తొగుటవీర క్షత్రియ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



ఈ నెల 15న ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం

- ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్యకు ప్రదానం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 15 ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్లో ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం 2024 ను ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్యకు అవార్డును ప్రధానం చేయనున్నట్లు ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కార కమిటీ తెలిపింది.

ఈ అవార్డు కింద రూ.20వేల నగదు,మెమెంటో,ప్రశంసాపత్రం అందచేస్తా మని తెలిపారు. ఈ పురస్కార ప్రధాన కరపత్రాలను శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జాతీయోన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, ప్రధాన వక్తగా ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా.కోయి కోటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర ˘మానికి కవులు, రచయితలు, కళాకారులు, అభిమానులు బంధుమిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ స్మారక కమిటి అధ్యక్షుడు ఎదిరెపల్లి కాశన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలపొడపు అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్, కందనూల్ కళాసేవా సమితి ఆర్.సత్యం, వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త విగ్రహం రూపకల్పన వెనుక దీర్ఘకాలిక కుట్రలు

- మాజీ జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

కాంగ్రెస్ ప్రభ్వుం కొత్త విగ్రహం రూపకల్పన వెనుక దీర్ఘకాలిక కుట్రలు చేస్తుందని మాజీ జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల మనసుల్లో ముద్రించబడిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేసి ఇష్టారీతిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొం దించడమే కాకుండా ఈనెల తొమ్మిదో తేదీన రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయ గోడల మధ్య ప్రతిష్ఠించాలనుకోవడం మూర్ఖపు చర్య అని విమర్శించారు. దేశానికైనా, ఒక ప్రాంతానికై నా, ఒక భాషకైనా అస్తిత్వ రూపంగా భావించే తల్లి రూపమే ఆ విదంగానే తెలంగాణ ప్రాంత సంస్కృతి యొక్క సాంప్రదాయాల, విశిష్టతల రూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ జాతి పిత కేసీఆర్, ఉద్యమకారులు, మేధావులందరూ కలిసి తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ సమా జం రూపొందించుకొని ఆమోదించిందని తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం రేవంత్ రెడ్డి మూర్ఖప్పు చర్యకు ఇది నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరసింహ, అబ్దుల్ ఉషేన్ తదితరులు పాల్గొన్నారు.

